రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ నారాయణరెడ్డిని బుధవారం రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ గౌస్, రెవెన్యూ అసిస్టెంట్ ప్రవీణ్ కలిసి శాలువాతో సన్మానించారు.

- కందుకూరు

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త అన్నారు. కొత్తపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో రూ.28 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితుడు శ్రీకాంత్‌కు ఎమ్మెల్సీ అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పేదలకు ఆధునిక వైద్యం చేయించుకునేందుకు సీఎంఆర్ఎఫ్ దోహదం చేస్తుందన్నారు.

- ఎల్బీనగర్

ఆర్చరీలో రాణించిన జువైనల్ బాలుడు

సైదాబాద్, అక్టోబర్ 30 : తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జగిత్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్చరీ-19 విభాగంలో సైదాబాద్ జువైనన్ హోం (బాలుర సదనం) బాలుడు రుబేన్ నాలుగవ స్థానంలో నిలిచినట్లు జువైనల్ వెల్ఫేర్, కరెక్షనల్ సర్వీసెస్, వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మిర్జా అలీబేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన పోటీల్లో జువైనల్ బాలుడు 4వ స్థానంలో నిలిచి, నవంబర్ 12 నుంచి గుజరాత్‌లో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధించటంపై ఆయన బాలుడిని అభినందించారు.

పాఠశాల స్థలవివాదం పరిష్కరిస్తా

బండ్లగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 30: ప్రభుత్వ పాఠశాల స్థలం విషయంలో నెలకొన్న వివాదాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలం తమదంటూ ప్రైవేటు వ్యక్తులు ఇటీవల కూల్చివేసిన విషయం తెలిసిందే. సదరు స్థలం సర్వే నం. 36/6లోని ప్రభుత్వ స్థలమంటూ బండ్లగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. పాఠశాల పరిరక్షణ సమితి సభ్యుల విజ్ఞప్తి మేరకు బుధవారం ఎమ్మెల్యే బండ్లగూడలోని పాఠశాల స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాల స్థలం విషయంపై రెవెన్యూ అధికారులు, కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో చెరుకు జంగయ్య, తూర్పాటి చిరంజీవి, సుదర్శన్, సహదేవ్‌గౌడ్, వెంకటేశ్, శ్రీనివాసచారి, కందికంటి రాఘవేందర్, గడ్డం రామారావుగౌడ్ పాల్గొన్నారు.

'సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి'

బడంగ్‌పేట : మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వేపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహేశ్వరం మండలం తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలు, బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లకు, బీఎల్‌వోస్, మెప్మా, ఆర్పీలు, బిల్ కలెక్టర్లుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. నవంబర్ 1 నుంచి 3 వరకు ప్రతి ఇంటికి తిరిగి యజమాని ఫోన్‌నంబర్లు తీసుకొని స్టికర్ అంటించి రావాలని సూచించారు. నవంబర్ 6 నుంచి 18 వరకు ఒక్క ఎనిమిరేటర్ సర్వే చేయవలసి ఉంటుందన్నారు. 50 మంది ఎనిమిరేటర్లకు ఒక డీఈ స్థాయి అధికారి మానిటరింగ్ చేస్తారని తెలిపారు. 18 వరకు చేసిన సర్వేను ఆన్‌లైన్‌లో నవంబర్ 27 వరకు ఆన్‌లైన్‌లో చేయవలసి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ చేసిన జాబితాను నవంబర్ 30న ప్రభుత్వానికి అందజేయవలసి ఉంటుందన్నారు. సర్వే చేయడానికి 55 కాలాలలో వివరాలు నింపవలసి ఉంటుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో కమిషనర్లు ఆర్. జ్ఞానేశ్వర్, సరస్వతి, వెంకట్ ట్రామ్, వాణి రెడ్డి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కందుకూరు : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని డీఎల్‌పీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ గోపాల్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశపు హాల్‌లో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లకు సర్వే నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మీర్‌పేటలో ఎనిమిరేటర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారి

కందుకూరులో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ లక్ష్మీనారాయణ

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకు సూపర్‌వైజర్లకు పూర్తి అవగాహన ఉండాలని కోరారు. నవంబర్ 6 నుంచి సామాజిక, ఆర్థిక, విద్య స్థాయి, ఉపాధి పరిస్థితులు , రాజకీయ ప్రయోజనాలు , పరిస్థితిపై వివరణాత్మక సమాచారం సేకరించాలని సూచించారు. సర్వే డేటా సేకరణలో అవలంభించాల్సిన ప్రత్యేక ప్రమాణాలు , వ్యక్తిగత గోప్యతా హక్కులను కాపాడటంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. తమకు కేటాయించిన అన్ని కుటుంబాల సమాచారం సేకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ గీత, మండల పరిషత్ సూపరింటెండెంట్ సులోచన, ఏపీఓ రవీందర్‌రెడ్డి, ఏఎస్ఓ మాధవి పాల్గొన్నారు.

బడంగ్‌పేట, అక్టోబర్ 30 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, యాతం పవన్ కుమార్, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కో - ఆప్షన్ సభ్యులు ఖలీల్, బీఆర్ఎస్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, బీమిడి జంగారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, అశోక్ శాలువాతో సన్మానించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలు వివరించారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి

విద్యాశాఖ కమిషనర్ నర్సింహారెడ్డితో మాట్లాతుతున్న ఫెడ్ చైర్మన్ గంగారాం, ప్రతినిధులు నాగభూషణం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్

సైదాబాద్, అక్టోబర్ 30 : అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని సూపర్ బజార్‌లోని లూయిస్ బ్రెయిలీ పార్క్ ఆవరణలోని జీహెచ్ఎంసీ యూసీడీ విభాగం కార్యాలయాన్ని బుధవారం విద్యాశాఖ కమిషనర్ ఈవీ నర్సింహా రెడ్డి సందర్శించారు. ఫెడ్ చైర్మన్ గంగారాం, ప్రతినిధులు నాగభూషణం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌లు దివ్యాంగుల హక్కుల చట్టం 2016లో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని దివ్యాంగ విద్యార్థులు విద్యను అభ్యసించటానికి అనుకూలమైన క్లాస్‌రూమ్స్, వాష్ రూమ్స్, టాయిలెట్స్, ర్యాంపులు, స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచాలన్నారు.

అంధుల, బధిరుల శారీరక, మానసిక ఇతర అన్నిరకాల దివ్యాంగుల విద్యాభివృద్ధికై తీసుకోవాల్సిన అంశాలను విద్యాశాఖ కమిషనర్ నర్సింహా రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మలక్‌పేట సర్కిల్ జీహెచ్ఎంసీ యూసీడీ పీవో యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

డాక్టర్ జ్యోత్స్నప్రభను సన్మానిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

హయత్‌నగర్, అక్టోబర్ 30: హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ బుధవారం పదవీ విరమణ పొందారు. కళాశాల ఆవరణలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు జ్యోత్స్నప్రభ దంపతులను సన్మానించారు.

కార్యక్రమానికి కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ, ప్రస్తుత వైస్ చాన్స్‌లర్స్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. జ్యోత్స్నప్రభ ఇంజినీరింగ్ పూర్తిచేసి తెలుగు సాహిత్యం మీద అభిమానంతో ఎంఏ తెలుగు చేసి డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా ఎంపికై ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌డీ పర్యవేక్షకులు ఆచార్య అనుమాండ్ల భూమయ్య, తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్ ప్రొ. జి.యాదగిరి, డీఎస్.రాజేందర్ సింగ్ పాల్గొన్నారు.

మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ (బాలికల) కళాశాలలో అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గోపిరెడ్డి వెంకటరామి రెడ్డి బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. 34 ఏండ్లుగా ప్రభుత్వ ఉద్యోగిగా అనేక కళాశాలలో వివిధ హోదాల్లో సేవలందించి మన్ననలను పొందారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు సన్మానించారు. కార్యక్రమంలో వివిధ కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

- సైదాబాద్

విధులు సక్రమంగా నిర్వహించాలి

కందుకూరు, అక్టోబర్ 30 : విధులు సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. నూతన ఆర్డీవోగా బాధ్యతలను స్వీరించిన అనంతరం ఆయనను కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, తహసీల్దార్లు రాజు , రాజేశ్వరి, నాయబ్ తహసీల్దార్లు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధినిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాన్ గెజిటెడ్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ గౌస్, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పేకాడుతున్న ఏడుగురి అరెస్ట్

మన్సూరాబాద్ : పేకాడుతున్న ఏడుగురిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కామినేని దవాఖాన పక్కన ప్రశాంత్‌నగర్ కాలనీలో ఓ భవనంలో కొందరు పేకాట ఆడుతున్న విషయం పోలీసులకు తెలిసింది. సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం పోలీసులు దాడి చేశారు. రామంతాపూర్‌కు చెందిన రావి నూతల రామ్, చిత్తారి కొండయ్య, ఎల్బీనగర్, కాకతీయ కాలనీకి చెందిన గుంజి వెంకటేశ్వర్లు, ఎల్బీనగర్, నవోదయ కాలనీకి చెందిన కుంచల శివ, వీవీ నగర్‌కు చెందిన బాతుల ప్రసాద్, శాలివాహన నగర్‌కు చెందిన తన్నీరు ఈశ్వర్, రామంతాపూర్, కేసీఆర్ కాలనీకి చెందిన చింత కుంట్ల యేసును అరెస్ట్ చేశారు. వారి వద్ద రూ. 60,900, 6 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పటాకులు కాలుస్తూ.. వేళ్లు పోగొట్టుకున్నాడు

బడంగ్‌పేట : మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని తుక్కుగడ మున్సిపాలిటీ పరిధిలోని హర్షగూడకు చెందిన కేతావత్ హరియానాయక్ సుతిలి బాంబు కాల్చుతూ చెయ్యి బొటన వేలు, చూపుడు వేలు పూర్తిగా కోల్పోయాడు. అతడిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. ఎవరైనా పటాకులు కాల్చేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలని పహాడీషరీఫ్ పోలీసులు సూచించారు.

రిజిస్ట్రేషన్ల సమస్యను ఎందుకు పరిష్కరించలేదు

వనస్థలిపురం : ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా 11ఏండ్లు పనిచేసిన సుధీర్‌రెడ్డి రిజిస్ట్రేషన్ల సమస్యను ఎందుకు పరిష్కరించలేదని జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం వనస్థలిపురంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో హస్తినాపురంలో రిజిస్ట్రేషన్ల సమస్య ఉండేదని, ఒక్క జీవోతో అప్పటి ప్రభుత్వం సమస్యను పరిష్కరించిందన్నారు. అదే తరహాలో చేసేందుకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ కృషి చేస్తున్నారన్నారు. 118 జీవోను తీసుకువచ్చి ప్రజలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. తమను మోసం చేశారని కాలనీల ప్రజలు మధుయాష్కి వద్దకు వచ్చారన్నారు. రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాశ్‌గౌడ్, సామ రమణారెడ్డి, నాయకులు గజ్జి భాస్కర్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కుట్ల నర్సింహా యాదవ్, మకుటం సదాశివుడు, డేరంగుల కృష్ణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అవగాహన కల్పిస్తున్న మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్

కందుకూరు : పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న నీతారామ్

మలక్‌పేట, అక్టోబర్ 30 : ట్రాఫిక్ నియమాలు పాటించాలని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ సూచించారు. బుధవారం దిల్‌సుఖ్‌నగర్ బస్‌డిపోలో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలు నడపటం, సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్‌లో వెళ్లటం, లైసెన్స్ లేకుండా నడపటం, మైనర్ డ్రైవింగ్ వంటివి నియమాల ఉల్లంఘన కిందకే వస్తాయని వివరించారు. స్పీడ్ థ్రిల్ నిస్తుందని.. కానీ కిల్ చేస్తుందన్నారు. వేగంకన్నా..ప్రాణం మిన్నా అని తెలిపారు. మైనర్ డ్రైవింగ్‌లు ఎక్కువైనాయని, ఇది చట్టరీత్యా నేరమని, మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్ కూడా పెరిగిందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాము, డిప్యూటీ ఆర్ఎం సుచరిత, డీఎం సమత, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

కందుకూరు, అక్టోబర్ 30 : విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని కందుకూరు సీఐ నీతారామ్ తెలిపారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం వారోత్సవాల సందర్భంగా నోబుల్ హై స్కూల్ విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. వారికి పని చేస్తున్న పోలీసుల విధులు, నిర్వహణ, సైబర్ నేరాలు, డ్రగ్స్ అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకావద్దని.. డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు సైదులు, పరమేశ్, నోబుల్ స్కూల్ ప్రిన్సిపాల్ బైరు కొండల్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, పోలీసులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

హయత్‌నగర్ : డివిజన్‌లోని ఆయా కాలనీల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం కాస్‌బాగ్, ఉషోదయ కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ చెత్తాచెదారంతో నిండిపోయి తరచూ మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండగా కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. పలు కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను సత్వరమే పరిష్కరించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆయన వెంట వాటర్ వర్క్స్ సూపర్‌వైజర్ బాలునాయక్, బస్తీవాసులు ఉగాది జగదీశ్, ఉగాది జంగయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లోప్రెషర్ సమస్యను పరిష్కరించండి

మన్సూరాబాద్ : లోప్రెషర్ సమస్యను పరిష్కరించి ప్రజలకు తాగునీటిని సక్రమంగా అందించేందుకు జలమండలి అధికారులు చర్యలు చేపట్టాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. బెతెస్తా కాలనీలో కొన్ని రోజులుగా సమస్య ఎదురవుతుందని కాలనీవాసులు చేసిన ఫిర్యాదు మేరకు బుధవారం కార్పొరేటర్ ఆ ప్రాంతంలో పర్యటించారు. లోప్రెషర్ కారణాలు తెలుసుకుని శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పృథ్వీరాజ్, ధన్‌రాజ్, వెంకటేశ్వర్లు, జనార్దన్‌రెడ్డి, విజయవేణి, కుమారి, రమణ పాల్గొన్నారు.

డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

చంపాపేట : డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి కార్పొరేటర్ బస్తీల్లో పర్యటించి సమస్యలను జడ్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఎల్బీనగర్ డీసీ సేవాఇస్లావత్, ఏఈ విజయ్‌కుమార్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, సుధీర్ రెడ్డి, గౌస్, నరేందర్, నరేశ్ పాల్గొన్నారు.

హయత్‌నగర్ : డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

మన్సూరాబాద్ : నీటి సమస్యను కార్పొరేటర్ నర్సింహారెడ్డికి వివరిస్తున్న స్థానికులు

జడ్సీ హేమంత్ కేశవ్‌పాటిల్‌తో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఏ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ ఫ్యాషన్ డిజైన్ మేనేజ్‌మెంట్, బీబీఏ ఫ్యాషన్ మేనేజ్‌మెంట్, బీబీఏ లాజిస్టిక్స్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీకామ్, బీకామ్ ఆనర్స్ కోర్సుల మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యూలర్ పరీక్షలను వచ్చే నెల 19 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

డిగ్రీ పరీక్ష రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఓయూ పరిధిలోని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు మెమోలను మూడు వారాల తర్వాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.500 చొప్పున వచ్చే నెల 4 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 6 లోగా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

మోడల్ జిమ్‌లు ఏర్పాటు చేయాలి

సైదాబాద్ డివిజన్ పరిధిలోని రెడ్డిబస్తీ, ఆస్మాన్‌ఘడ్ భూలక్ష్మినగర్ బస్తీల్లో మోడల్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి బుధవారం సౌత్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రతిపాదనలకు జడ్సీ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రెడ్డి బస్తీవాసులు సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

- సైదాబాద్

ఫుట్‌పాత్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని భూలక్ష్మి ఆలయం వద్ద రూ.4.20 లక్షలతో చేపట్టిన ఫుట్‌పాత్ నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ జంగం శ్వేత ప్రారంభించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండాజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధి గుర్రం మోహన్ రెడ్డి, అరవీంద్, సందీప్ సాగర్ పాల్గొన్నారు.

- సైదాబాద్

చర్ పూజలకు అనుమతించాలి

కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ కోనేరులో చర్ పూజలు నిర్వహించుకునేందుకు అనుమతించాలని కోరుతూ.. ఉత్తర భారతి నాగరిక్ సంఘ్ హైదరాబాద్ చర్ పూజల ఆర్గనైజేషన్ చైర్మన్ ఎన్‌కే సింగ్ బుధవారం ఈవో ఎన్.లావణ్యకు వినతిపత్రం అందజేశారు. సంఘ్ సభ్యులు అమర్‌జిత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

- చంపాపేట